హైదరాబాద్ వార్త



# జిహెచ్ఎంసి "స్టాండింగ్ కమిటీ " ఏకగ్రీవం

**-పోటీనుంచి తప్పుకున్న ఇద్దరు బిఆర్ఎస్ సభ్యులు**
**-ఎంఐఎం- 8, కాంగ్రెస్ నుంచి 7గురు ఎన్నిక**
**-గతపదేళ్లలో తొలిసారిగా స్టాండింగ్ కమిటీలోకి కాంగ్రెస్**




**హైదరాబాద్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మరోసారి ఏకగ్రీవమైంది. ఇద్దరు బిఆర్ఎస్ కార్పొరేటర్లు అడ్డగుట్ట నుంచి ప్రసన్నలక్ష్మీ, కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావులు నామినేషన్ వేసి ఉపసంహించుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం అయ్యింది. తమకు సంఖ్యాబలం లేకపోవడంతో పోటీ నుంచి బీఆర్ఎస్ తప్పుకుంది. స్టాండింగ్ కమిటీలో మొత్తం 15మంది సభ్యులకు ఎంఐఎం నుంచి 8, కాంగ్రెస్ నుంచి 7, బిఆర్ఎస్ నుంచి 2 నామినేషన్లతో కలిపి మొత్తం 17 నామినేషన్లు దాఖలయ్యాయి. దీంతో 17మంది సభ్యులు బరిలో ఉంటే ఎన్నిక అనివార్యమయ్యేది. అయితే బిఆర్ఎస్ కార్పొరేటర్లు ఇద్దరు విత్‌డ్రా చేసుకోవడంతో కాంగ్రెస్ ఎంఐఎం కలిసి 15మంది సభ్యులు మిగిలారు. దీంతో ఎన్నిక లేకుండా స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం అయింది. ఈకమిటీలో ఎనిమిది మంది ఎంఐఎం ఏడుగురు కాంగ్రెస్ సభ్యులు ఉండనున్నారు. గ్రేటర్లో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉన్నారు. వీరిలో ఇద్దరు మరణించగా, ఇద్దరు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. దీంతో 146 మంది కార్పొరేటర్లు ఉన్నారు. వీరిలో 39 మంది బీజేపీ, 42 మంది బీఆర్ఎస్, 24 మంది కాంగ్రెస్, 41 మంది ఎంఐఎం కార్పొరేటర్లు ఉన్నారు.15 మందితో కూడిన స్టాండింగ్ కమిటీని ఎన్నుకోవాలంటే 74 మంది కార్పొరేటర్లు ఏకపక్షంగా ఉండాలి. గతంలో ఎంఐఎం నుంచి ఏడుగురు, బీఆర్ఎస్ నుంచి 8 మంది సభ్యులతో స్టాండింగ్ కమిటీని ఎన్నుకున్నారు. ఏ పార్టీకి క్లియర్ మెజారిటీ లేకపోవడంతో ఎంఐఎంతో కలిసి బీఆర్ఎస్ మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. ఏడాది కాలపరిమితి ఉండే స్టాండింగ్ కమిటీలో గత మూడు సార్లు బీఆర్ఎస్, ఎంఐఎం సభ్యులే ఉన్నారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయాక, మేయర్ విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి అధికార కాంగ్రెస్ లో చేరారు. వారితోపాటు పలువురు కార్పొరేటర్లు సైతం పార్టీ మారారు.

**గతపదేళ్లలో తొలిసారిగా కాంగ్రెస్ సభ్యులు..**

స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. అయినప్పటికీ బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేయగా....అధిష్టానం ఆదేశంతో నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారు. గత పదేళ్లుగా నుంచి స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అవుతూ వస్తుంది. అలాగే గత పదేళ్లలో తొలిసారి కాంగ్రెస్ కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీలో చోటు దక్కించుకున్నారు. కాగా.. జీహెచ్ఎంసీలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉంటే అందులో 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను ప్రతీ ఏడాది ఎన్నుకోవడం జరుగుతుంది. జీహెచ్ఎంసీలో పాలనాపరంగా, కొత్త ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నా మేయర్, డిప్యూటీ మేయర్ అనంతరం ఈ 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎంతో కీలకం. గడిచిన పదేళ్ల వ్యవధిలో ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగలేదు.

**స్టాండిగ్ కమిటీ సభ్యులు వీరే..**

కాంగ్రెస్ నుంచి మహాలక్ష్మీ రామన్‌గౌడ్, బూరుగడ్డ పుష్ప నగేష్ , బొంతు శ్రీదేవి, బాణోతు సుజాత, సిఎన్ రెడ్డి, వి.జగదీశ్వర్ గౌడ్, బాబా ఫసియుద్దీన్‌లు స్టాండింగ్ కమిటీకి ఎన్నికవ్వగా.. ఎంఐఎం నుంచి సయ్యద్ మినాజుద్దీన్, అబ్దుల్ వాహీద్, మహ్మద్ సలీం, ప్రవీణ్‌సుల్తానా, సమీనా బేగం, డా.ఆయేషా హుమ్రా, గౌసుద్దీన్ మమ్మాద్, జబీన్‌లు ఎన్నికయ్యారు.



రాజేంద్రనగర్ శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన వనంలో 8 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసిన పంటలో 62 రకాల ద్రాక్షపండ్లు లభిస్తాయి.ప్రతి ఏటా ద్రాక్ష మేళా నిర్వహిస్తారు.ఈ నెల 19 నుండి ప్రారంభమైన ద్రాక్ష మేళాకు పెద్ద ఎత్తున నగరవాసులు తరలివస్తున్నారు. ఇక్కడికి వచ్చే నగరవాసులు స్వయంగా తోటల్లో కలియ తిరుగుతూ రుచికర పండ్లు సేకరించి కొనుగోలు చేస్తూ మంచి అనుభూతి ఆస్వాదిస్తున్నారు. సాధారణంగా బయట మార్కెట్లో, రోడ్లపై దుకాణాల్లో తోపుడు బండ్లపై దొరికే ద్రాక్ష పండ్లలో క్రిమి సంహారక, రసాయన ఎక్కువగా ఉంటాయని ఈ పరిశోధన క్షేత్రంలో శాస్త్రీయంగా సాగు చేసిన ద్రాక్ష పండ్లు ఆరోగ్యంగా ఉంటాయని కొనుగోలు దారులు చెప్తున్నారు. ఏటా పంట కాపుకొచ్చే సీజన్‌లో వేలం పాట నిర్వహించడం అనవాయితీగా వస్తుంది

# పోలీసుల మెరుగైన సేవతోనే ప్రజలకు ఉత్తమ ఫలితాలు

**-సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి**



సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో వాక్సన్ ఇంటర్‌నేషనల్ హైస్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పిల్లల ఆటలకేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** పోలీసుల పనివిధానంలో కాలానుగుణంగా వస్తున్న మార్పులకుగుణంగా ప్రజలకు మెగురైన సేవలందించాలన్నదే లక్ష్యమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి అన్నారు. శుక్రవారం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ఆవరణలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిన్నారులకు ప్లేజోన్ కేంద్రం, మదర్‌ఫీడింగ్ రూమ్‌లను ఆయన బాలానగర్ డిసిపి సురేశ్‌కుమార్, ఎసిపి హనుమంతరావు, వాక్సన్ ఇంటర్‌నేషనల్ చైర్మెన్ వనజా ఆల్వాల లతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ గతంలో రూపొందించిన ఐఎస్ఓ వార్డుల ప్రామాణికాలను యధాతనంగా కొనసాగిస్తారా అనే ప్రశ్నకు ఐఎస్ఓ విధివిధానాలను అమలుచేస్తూనే మరింత చేరువవుతూ ప్రజలకు దగ్గరయ్యేందుకు యత్నిస్తున్నట్లు తెలిపారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పోలీస్‌స్టేషన్ల పెంపుదలపై స్పందించి ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వ అనుమతిలో అవసరమైన ప్రాంతాలలో పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటామన్నారు. జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌పరిధిలో వివిధ కారణాలతో పోలీస్‌స్టేషన్ గడపతొక్కే తల్లులకు ఒకచోట చేర్చిమాట్లాడేప్పుడు పిల్లలు చేసేఅల్లరితో ఒకరి అభిప్రాయాలు ఒకరు చెప్పుకునే అవకాశం వుండదని ప్లేజోన్ ఏర్పాటుద్వారా పిల్లలు ఆడుకుంటుండగా తల్లిదండ్రుల సమస్యల పరిష్కారం సులభం అవుతుందన్నారు. పిల్లలలకు పాలిచ్చే తల్లులు తమ పిల్లలకు పాలు బహిరంగంగా ఇవ్వలేక పడుతున్న ఇబ్బందులనుండి ఫీడింగ్‌రూమ్‌లోకి వెళ్లి ఇచ్చే విధంగా ప్రతేక ఏర్పాట్లు చేయడం మహిళలకు మరింత విలువ పెరుగుతుందనే భావన కలుగుతుందన్నారు కార్యక్రమంలో బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్, బాలానగర్ ఎసిపి హనుమంతరావు, జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్, జీడిమెట్ల డిటెక్ట్యూ ఇన్స్‌పెక్టర్ కనకయ్య, హెచ్ఎంటి వాక్సన్ ఇంటర్‌నేషనల్ స్కూల్ చైర్మెన్ వనజ ఆల్వాల, డైరెక్టర్లు సంతోష్ పాటిల్, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు. తదనంతరం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించిన వివిధ కేసుల పరిష్కారం తీరును అడిగితెలుసుకుని వివిధ కేసులతో ప్రతిభ కనబర్చిన పోలీసు కానిస్టేబుల్ అధికారుల, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, సర్కిల్‌ఇన్‌స్పెక్టర్‌లను అభినందించారు.

# వైభవంగా శ్రీ స్వర్ణ గిరి క్షేత్ర వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం

**-ఆకట్టుకున్న సాంస్కృతిక నృత్యాలు**



నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

**మెహిదీపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** శ్రీ స్వర్ణ గిరి క్షేత్ర వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శనివారం నాడు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమంలో గుడిమల్కాపూర్ డివిజన్‌కు చెందిన కళాకృతి నాట్య అకాడమీ, ఐశ్వర్య వల్లి నాట్య అకాడమీ విద్యార్థులు మతపరమైన ఉత్సవాలకు కళాత్మక వైభవాన్ని జోడించి ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. పెద్ద సంఖ్యలో ప్రేక్షకులను ఆకర్షించిన కార్యక్రమంలో వివిధ రకాల సంప్రదాయ నృత్య రూపాలను ప్రదర్శించారు. రెండు అకాడమీల విద్యార్థులు అంకితభావంతో ఈ ప్రాంతం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వం, కళాత్మక నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తూ ప్రదర్శనలు చేశారు. బ్రహ్మోత్సవం యొక్క ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక ప్రాముఖ్యతకు ఏకకాలంలో దోహదపడుతుండగా స్థానిక ప్రతిభను వెలిగించడానికి ఒక వేదికను అందించడం ద్వారా అద్భుతమైన విజయాన్ని సాధించింది. కళాకృతి నాట్య అకాడమీ మరియు ఐశ్వర్యవల్లి నాట్య అకాడమీ రెండు కూడా ఇంతటి మహోత్తరమైన కార్యక్రమంలో పాల్గొనడానికి అవకాశం కల్పించినందుకు అకాడమీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రదర్శనల అనంతరం ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను సన్మానించి వారి కృషి నిబద్ధత అసాధారణ ప్రదర్శనలకు గుర్తింపుగా వారికి సర్టిఫికెట్లు, పథకాలను అందజేశారు.

# లిఫ్ట్‌లో ఇరుక్కుపోయిన బాలుడు

**-కాపాడిన హైడ్రా డిఆర్ఎఫ్ బృందాలు**

**మెహిదీపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** లిఫ్ట్‌కు స్లాబ్‌కు మధ్య ఇరుక్కున్న ఆరేళ్ల బాలుడి ని హైడ్రా డిఆర్ఎఫ్ బృందాలు కాపాడాయి. శుక్రవారం మాసబ్ ట్యాంక్ శాంతినగర్ లోని మఫర్ కంఫర్టెక్ అపార్టుమెం టులో లిఫ్ట్ డోర్‌కు గోడకు మధ్య 6 సంవత్సరాల అర్నవ్ ఇరుక్కు న్నాడు అని హైడ్రాకు ఫిర్యాదు రాగానే డీఆర్ ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. మధ్యాహ్నం 2 గంటలకు ఘటన జరిగినట్టు సమాచారం అందు కోగానే డీఆర్ ఎఫ్ మొదటి బృందం 10నిమిషా ల్లో సంఘటన స్థలానికి చేరుకోగా కొద్దిసేపటి తర్వాత మరో రెండు బృందాలు తోడయ్యాయి. గ్రిల్‌తో ఉన్న లిఫ్ట్ డోర్ తెరిచిన వెంటనే బయట కు వచ్చే క్రమంలో అంతస్తు స్లాబ్‌కు లిఫ్ట్‌కు మధ్య ఉన్న గ్యాప్‌లో పడిపోయి కిందకు జారి మొదటి అంతస్తు దగ్గర ఇరుక్కున్నట్టు నివాసి తులు గుర్తించగా నాలుగు అంతస్తుల అపార్టుమెం ట్‌లో మూడో అంతస్తులో పిల్లలతో ఆడుకుని లిఫ్టు ఎక్కి జారిపడినట్టు నివాసితులు తెలిపారు. లిఫ్ట్ ఎవరూ ఆపరే ట్ చేయకుండా ముందుగా కరెంటు కనెక్షన్ తొలగించిన వెంటనే డీఆర్ ఎఫ్ బృం దాలు ఆపరేషన్ మొదలు పెట్టాయి. గ్యాస్‌క ట్టర్లు, ఫైర్ విభాగానికి చెందిన పనిముట్లుతో లిఫ్టు ఫ్రేమ్‌ను కట్ చేయడంతో పాటు.. స్లాబ్‌ను కూడా అతి కష్టమ్మీద కట్ చేసి బాలుడుని బయ టకు తీసి కాపాడారు. రెండున్నర గంటలు శ్రమిం చిన అనంతరం బాలుడు క్షేమంగా బయ టకు రావడంతో తల్లి దండ్రులకు అప్పగించిన అనంత ర్రం ఆసుపత్రికి తరలించారు. జిల్లా ఫైర్ ఆఫీ సర్ ఎ.యజ్ఞ్ననారాయణ, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. దత్తు ఆధ్వర్యంలో డీఆర్ ఎఫ్ బృందాలు ఆపరే షన్‌ను పూర్తి చేశాయి. లిఫ్టు ఫ్రేమ్‌లు కట్ట చేసి క్లిష్టమైన ఈ ఆపరేషన్‌ను పూర్తి చేసి బాలుడుని సురక్షితంగా బయటకు తీయ డాన్ని చూసిన స్థానికులు హైడ్రా బృందాలను అభినందించారు.



లిఫ్ట్‌లో ఇరుక్కున్న బాలుడు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**-వివిధ శాఖల అధికారులకు డిఆర్‌వో వెంకటాచారి ఆదేశం**



సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌వో వెంకటాచారి తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** జిల్లాలో మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి ఈ వెంకటాచారి అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ వార్షిక పరీక్షలు 244 కేంద్రాలలో నిర్వహిస్తున్నామని, పరీక్షలు రాసేందుకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 85753 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 93465 మంది మొత్తంగా 179218 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే పరీక్షల నిర్వహణకు హైదరాబాద్ లో ట్రాఫిక్ దృష్ట్యా విద్యార్థులు ఉదయం 8గంటల వరకే కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. అదేవిదంగా సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించాలని, ప్రశ్నాపత్రాల తరలింపులో పోలీసులు అత్యంత భాద్యత, భద్రత తీసుకోవాలన్నారు.అలాగే విద్యార్థులు సమయానుకూలంగా పరీక్షా కేంద్రాలకు చేరే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, నిరంతరం పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీరు శానిటేషన్ సౌకర్యాలు అన్ని పరీక్ష కేంద్రాలలో వైద్య సౌకర్యాలు కల్పించాలన్నారు.పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రశ్నాపత్రాల కవరు సీల్ తీయటం, జవాబు పత్రాలను కవరులో ఉంచి సీల్ వేయడం సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచనలమేరకు నిర్దేశించిన సమయానికి అన్ని కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు.

**చీఫ్ సూపర్డెంట్ కి తప్ప మిగతా వారికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు.**

పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అదిశగా తహసీల్దార్లు చర్యలు చేపట్టాలని పరీక్షా కేంద్రాల ఉన్న ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ పరీక్ష కేంద్రాలలో ఆకస్మికంగా సందర్శిస్తూ పరీక్షల నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 040-29700934 ద్వారా నివృతి కై సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి డి. ఒడ్డెన్న, ఎసిపి పై. భాస్కర్, ఆర్. ఎం బాబూనాయక్, జిల్లా వైద్య అధికారి జె. వెంకటి, పోస్టల్ అధికారి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను సమస్యల పరిష్కారానికి "ప్రాపర్టీ ట్యాక్స్ -డిసి రవి కుమార్

**అత్తాపూర్ ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** ఆస్తిపన్ను సమస్యల పరిష్కారం కోసం "ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం" కార్యక్రమాన్ని శనివారం (నేడు)నుంచి మార్చి 29 వరకు ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటలవరకు రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు డిసి రవి కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం డిసి మాట్లాడుతూ....జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు ఆస్తిపన్ను సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా "ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం"ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పన్ను సమస్యలు, పునఃసమీక్షా అభ్యర్థనలు, ఆస్తి పన్ను అంచనాల్లో సవరణలు, బిల్ కలెక్టర్ల ద్వారా / ఆర్టిజిఎస్ ద్వారా చెల్లింపుల నమోదు, ఆన్లైన్ బకాయిలు సరిచేయడం, కోర్టు కేసుల పరిష్కారం, ఐజిఆర్ఎస్ సమస్యలు స్వయంమూల్యాంకనం, సంబంధిత విషయాలు, ఇతర పన్ను సంబంధిత సమస్యలు తదితర అంశాలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆస్తిపన్నుకు సంబంధించిన ఏవైనా సమస్యలున్న వారు సర్కిల్ కార్యాలయంలో ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం కార్యక్రమంలో పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

# హోర్డింగ్స్ వ్యాపారస్తుల సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్తా : మధుయాష్కీ గౌడ్

**-హోర్డింగ్స్ తొలగింపును అడ్డుకోవాలని మధుయాష్కీ వ్యాపారస్తుల వినతి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** హోర్డింగ్స్ వ్యాపారస్తుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్‌హామి ఇచ్చారు. నగర శివారు మున్సిపాలిటీలలో ఇటీవల హైడ్రా అధికారులు హోల్డింగ్స్ తొలగింపు నేపథ్యంలో హోర్డింగ్స్ వ్యాపారస్తులు శుక్రవారం మధుయాష్కిగౌడ్ ని కలిసి తమ సమస్యను వివరించారు. స్పందించిన ఆయన మాట్లాడుతూ, హోర్డింగ్స్ వ్యాపారస్తుల సమస్యను సీఎం రేవంత్ రెడ్డి పరిష్కరిస్తారని తెలిపారు.బాధిత వ్యాపారస్తులు మాట్లాడుతూ అడ్వర్టైజ్మెంట్ హోర్డింగ్స్ తొలగింపుతో తాము రోడ్డున పడుతున్నామని, ప్రభుత్వంతో మాట్లాడి తమ ఇబ్బందులను తొలగించాలని కోరారు. హైదరాబాద్ నగరంతో పాటు వివిధ జిల్లాలలోనూ స్వయం ఉపాధిలో భాగంగా గత 20 ఏళ్లకు పైగా తాము అడ్వర్టైజ్మెంట్ హోర్డింగు వ్యాపారము నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వానికి అన్ని విధాలుగా ట్యాక్స్ చెల్లిస్తున్నామన్నారు. ఈ వ్యాపారంపై ప్రత్యక్షంగా పరోక్షంగా దాదాపు 10 వేల మంది వరకు ఆధారపడ్డామని చెప్పారు. అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం మమ్మల్ని చాలా ఇబ్బందులకు గురిచేసిందని, జిహెచ్ఎంసి పరిధిలో ఒక్కసారిగా హోల్డింగ్స్ ను తొలగించడంతో తామంతా రోడ్డున పడ్డామన్నారు. దీంతో శివారు మున్సిపాలిటీలు, జిల్లాలకు మా హోల్డింగ్స్‌ను తరలించామన్నారు. ఆ తరువాత కరోనా రావటంతో వ్యాపారం సాఫీగా సాగక ఎంతో మంది అప్పుల పాలయ్యారన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం మమ్మల్ని అన్ని విధాలుగా నష్టం చేయడంతో, తామంతా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీకి మద్దతగా నిలిచామన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకొస్తామని చెప్పి సిడిఎంఎ ఆన్లైన్ పోర్టల్ ను నిలిపివేయడంతో హోర్డింగ్స్ కు అనుమతి తీసుకోవడం, టాక్స్ కట్టుకోవడం వీలు కాలేదన్నారు. ఈ క్రమంలో 2024 25 సంవత్సర టాక్స్ కట్టలేక పోయామన్నారు. కానీ ఇటీవల హైడ్రా అధికారులు తమ హోర్డింగ్స్ తొలగించడంతో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్యాక్స్ చెల్లిస్తామని అనుమతులు ఇవ్వాలని చెప్పినా వినకుండా హోర్డింగ్స్ ను తొలగిస్తుండడంతో తాము రోడ్డున పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వందల హోర్డింగ్స్ ను తొలగించి తమను ఇబ్బందులకు గురిచేసారని పేర్కొన్నారు. కానీ కొత్తగా పెద్ద పెద్ద కంపెనీలకు అనుమతులు ఇస్తూ తమలాంటి చిన్న వ్యాపారస్తులను రోడ్డున పడేయడం సబబు కాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో తాము పడి అవస్థల నుంచి విముక్తి అయ్యామని భావించిన కొన్ని రోజులకే ఇలా తమను హైడ్రా పేరిట ఇబ్బందులకు గురి చేస్తున్నానని వ్యాపారులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటే అన్ని వర్గాలకు అనుకూలంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులతో మాట్లాడి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

**ఫుట్‌పాత్ వ్యాపారులపై మానవతాదృక్పదంతో వ్యవహరించాలి : తలసాని**



ఫుట్ పాత్ వ్యాపారులతో సమావేశమైన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**అడ్డగుట్ట,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** ట్రాఫిక్‌కు,ప్రజలకు ఎలాంటి అ సౌకర్యం కల్పించకుండా తమ వ్యాపారాలను నసజావుగా నిర్వహించుకోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నసూచించారు. శుక్రవారం ఆర్.పి.రోడ్డు అంజలి థియేటర్ చిత్ర దర్గా పరిసర ప్రాంతాల ఫుట్ వ్యాపారస్థులు శుక్రవారం మారేడ్ పల్లిలోని తలసాని క్యాంప్ కార్యాలయంలో కలిసి వారు ఎదుర్కొంటున్న ఇబ్బం దులను అయన దృష్టికి తెచ్చారు. జిహెచ్ఎంసి,ట్రాఫిక్ ఉన్నతాధికారులతో పలు మార్లు సమావేశమై ఫుట్ వ్యాపారుల పట్ల మానవతా దృక్పదంతో వ్యవహరించాలని వారి దృష్టికి తెచ్చినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అత్తేలి శ్రీనివాస్ గౌడ్, ఫుట్‌పాత్ వ్యాపారుల సంఘం ప్రతినిధులు సతీష్, నర్సింగరావ్, శంకర్, చిన్నా, రాణి, సన్నీ, అనితా తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా పనిచేస్తేనే విజయం సాధిస్తాం : ఎమ్మెల్యే శ్రీగణేష్



కాంగ్రెస్ ముఖ్య కార్యర్తలతో సమావేశమైన కంటోనె ్మంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** కార్యకర్తలు, నాయకులు ససమిష్టిగా, పట్టుదలతో కృషి చేస్తేనే ఏదైనా విజయం సాధించగలమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. మెదకర్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆసిఫాబాద్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి పలు సూచనలుఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాద్, నియోజకవర్గం ఇన్‌ఛార్జి శ్యామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహేంద్రహిల్స్‌లో ఘనంగా నందీశ్వర విగ్రహ ప్రతిష్టాపన



మహేంద్రహిల్స్‌లో నందిశ్వర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో పూజలు చేస్తున్న కొత్త సంజీవరెడ్డి

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ మహేంద్రహిల్ స్రవి కాలనీ సాయి శిఖరంలో ప్రసిద్ధిగాంచిన శ్రీసాయిబాబా దేవాలయం ప్రాంగణంలో శుక్రవారం నందిశ్వర, విగ్రహ, శ్రీ కాశీ విశ్వేశ్వర ధ్వజ స్థంబ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమైయ్యావి. వేద పండితుల మంత్రోచ్చరణలతో విగ్రహ ప్రతిష్టాపన పూజలు అంగరంగ వైభవంగా జరగాయి. ఆర్టీసి మాజీ చైర్మన్, ఆలయ ట్రస్టీ పౌండర్ కొత్త సంజీవరెడ్డి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు ఉదయం నుంచి ప్రారంభమైయ్యావి. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, ట్రాన్స్‌కో ఛీఫ్ ఇంజనీర్ సంపత్ కుమార్, చంద్రమోహన్, శ్రీనివాస్ రెడ్డి, సదాశివరెడ్డి, శ్రీనివాస్ రావ్, నందినిరెడ్డి, ఆలయ అర్చకులు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుభాషను, సాహిత్యాన్ని పరిరక్షించాలి

**టిడిపి సికింద్రాబాద్ పార్ల మెంట్ అధ్యక్షులు సాయిబాబా**



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

**ముషీరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** తెలుగుభాషను, సాహిత్యాన్ని పరిరక్షించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు సాహితీ వైభవానికి ప్రతిరూపంగా ట్యాంక్‌బండ్‌పై ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నిర్మించిన తెలుగు వెలుగుల కళామూర్తుల ప్రాంగణాలు నేడు ప్రభుత్వాలు పట్టించుకోకపోవటంతో శిధిలావస్థలో ఉన్నాయని గుర్తు చేశారు. తెలుగుభాష కోసం ఎంతో కృషి చేసిన ఎన్టీఆర్ పేరుతో నిర్మించబడిన ఎన్టీఆర్ ఘాట్ కూడా పర్యవేక్షణ లేక శిధిలావస్థకు చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, కళామూర్తుల ప్రాంగణాలకు, ఎన్టీఆర్ ఘాట్‌కు మరమ్మత్తులు చేయించి, పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మాతృభాషా పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తెలుగు సాహితీవేత్తలైన దాశరథి రంగాచార్య, కళోజీ, డాక్టర్ సి. నారాయణరెడ్డి మొదలైన వారిని స్మరించుకుంటూ వారి పేర్లమీద స్మారక అవార్డులు తెలుగుభాష కోసం పాటుపడుతున్న వారికి ప్రదానం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

## ఆలయాల పరిరక్షణకు సిసి కెమెరాల ఏర్పాటు



వి.రామారావునగర్ శివాలయంలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న సనత్‌నగర్ ఇన్సిపెక్టర్ శ్రీనివాసులు.

**యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

ఆలయాల ప్రవిత్రను కాపాడటంతో పాటు వాటి భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని సనత్‌నగర్ ఇన్సిపెక్టర్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వి.రామారావునగర్ శివాలయం 14వ వార్షికోత్సవ వేడుకలు పురష్కరించుకుని స్థానికులు 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కెమెరాలను ఇన్సిపెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగుల సత్యం, ఎన్ నరసింహా, రామకృష్ణయాదవ్, అధ్యక్షులు సుభాష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాదగిరి, కోశాధికారి బాలయ్య, బి.సాంబశివ, కిష్టయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.

## మోండా మార్కెట్‌లో టాయిలెట్స్‌ను నిర్మించాలి : కొంతం దీపిక



జీహెచ్‌ఎంసి డిప్యూటీ కమిషనర్‌తో సమావేశమైన కార్పోరేటర్ కొంతం దీపిక తదిరులు

**అడ్డగుట్ట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మోండా డివిజన్‌లోని ఆర్.పి. రోడ్డు, నాలా బజార్ పరిసర ప్రాంతాల్లో వ్యాపార వాణిజ్య సముదాయ దుకాణాల దారులకు మోడ్రన్, పబ్లిక్ టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలని శుక్రవారం మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యతో సమావేశమైయ్యారు. ఆయా ప్రాంతాల్లోని ఉగ్ర నర్సింహా స్వామి మజీద్ మధ్యలో ఉన్నమూత్ర శాలలు శిథిలావస్థకు చేరాయి. వాటి స్థానంలో నూతన టాయిలెట్స్‌ను నిర్మించేందుకు 12 లక్షలు నిధులు మంజూరైన పనులు చేపట్టడం లేదని ఆమె అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ఇంజనీర్లు సుబ్రమ ణ్యం, అంజనేయులు, ధనా గౌడ్, మార్కెట్ సిఐ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకి ఆరోగ్య .. జీవిత బీమా

**-బడ్జెట్‌లో తగిన నిధుల కేటాయింపు**

**-జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై ఆలోచిస్తున్నాం**

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

జర్నలిస్టులకి హెల్త్ ఇన్సూరెన్సు కల్పించడంతో పాటు జీవిత బీమా కల్పించేదానిపై ప్రభుత్వంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం బడ్జెట్ లో తగిన నిధులు కేటాయిస్తామన్నారు. ఇండ్ల స్థలాల సమస్యను ఏం చేయాలనే దానిపై ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రెటేరియేట్‌లో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ 2025 డైరీని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్ యూజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీష్ జర్నలిస్టుల సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా, జర్నలిస్టుల హెల్త్ కార్డులు పనిచేయడం లేదని చెప్పారు. జర్నలిస్టుల కుటుంబాలకి ప్రతి ఏడాది రూ.10 లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ స్కీం లో జర్నలిస్టుల హెల్త్ స్కీం కలిపి అన్ని ప్రయివేట్ , కార్పొరేట్ హాస్పిటల్స్ లో జర్నలిస్టులకు ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం రైతు బీమా అమలు చేస్తున్నట్లు..అక్రిడేటెడ్ జర్నలిస్టులందరికీ జర్నలిస్టు బీమా కింద జీవిత బీమా అమలు చేయాలని కోరారు. ఏదేని కారణంతో



జర్నలిస్టు చనిపోతే వారి కుటుంబాలకు పరిహారం కింద రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలు అందేలా ప్రభుత్వం జర్నలిస్టు బీమా పథకం తీసుకురావాలని కోరారు. సానుకూలంగా స్పదించిన డిప్యూటీ సీఎం జర్నలిస్టుల ఆరోగ్య బీమా , జీవిత బీమా, హెల్త్ కార్డులపై తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనారోగ్యంతో ట్రీట్మెంట్ తీసుకుని ఇంటి దగ్గర రెండు మూడు నెలలు రెస్ట్ లో ఉండే జర్నలిస్టులకూ కుటుంబ పోషణ కోసం ఆర్థిక సహకారం అందించే విషయమై పరిశీలన చేస్తామన్నారు. ఇండ్ల సమస్య కోర్టు పరిధిలో ఉన్నందున, ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ యూ జే వర్కింగ్ ప్రెసిడెంట్ గండ్ర నవీన్, ట్రెజరర్ బట్టిపాటి రాజశేఖర్, నాయకులు రామకృష్ణ, చిట్యాల మధుకర్, క్రాంతి, ప్రశాంత్ , కొడవటి నవీన్, సీనియర్ జర్నలిస్టులు యాదగిరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ పికెట్‌లోని కేంద్రియ విద్యాలయంలో చదువుతున్న 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో స్కూల్ ప్రిన్సిపాల్ రూపిందర్ సింగ్, హెడ్ మాస్టర్ పి.ఎస్.నాగలక్ష్మి, పి.జి.టీ. టీచర్ మధుసూదన్, 5వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్న జీహెచ్‌ఎంసి జాయింట్ కమిషనర్

**-రెండ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న భార్య, బంధువులు**

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** జీహెచ్‌ఎంసీలో అడ్మిన్ జాయింట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న జానకీ రామ్ రాసలీలల వ్యవహారం బయటపడింది. వేరే మహిలతో ఒక ఇంట్లో కలిసి ఉండగా అతని భార్య కల్యాణి, బంధువులు కలిసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సంఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బౌద్ధనగర్‌లో శుక్రవారం జరిగింది. జానకీరామ్ గతకొన్ని రోజులుగా ఇంటికి రాకపోవడంతో ఎక్కడికి వెళుతున్నాడోనని భార్య, బంధువులు నిఘాపెట్టారు. బౌద్ధనగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నట్లుగా తెలుసుకొని శుక్రవారం ఇద్దరిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టున్నారు. జానకీరామ్‌ను, అతనితో 20 సంవత్సరాల తక్కువ వయసు ఉన్న యువతిని కల్యాణి, బంధువులు కలిసి చితకబాదారు. జానకీరామ్ ఎక్కడి విధులు నిర్వహించినా అక్కడా ఇలాంటి పనులే చేస్తుంటాడని, అమ్మాయిలతో ఆక్రమ సంబంధాలు కొనసాగిస్తాడని బంధువులు తెలిపారు. చుట్టుపక్కల ఇరుగు పొరుగువారు పోలీసులకు సమాచారం అందించడంతో వారాసిగూడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## 23న కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ యూనియన్ 5వ మహాసభలు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

**సైఫాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**

తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ 5వ మహాసభలు ఈ నెల 23వ తేదీన బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ సలహాదారులు చామకూర రాజు, కె.వి.గౌడ్, శ్యాంసుందర్‌గౌడ్, అధ్యక్షుడు నకిరేకంటి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో 40,500 మంది కుకింగ్ గ్యాస్ డెలివరి వర్కర్స్ ఉన్నారని, ఈ కార్మికులను గ్యాస్ ఏజెన్సీలు శ్రమదోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. కార్మికులకు కొన్ని ఏజెన్సీలు కనీస వేతనాలు చెల్లించకుండా అన్యాయం చేస్తున్నాయని, కార్మిక శాఖ, సివిల్‌సప్లై శాఖ అధికారులు కార్మికులను పట్టించుకోవడం వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పట్టించుకుని కార్మికులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు చంద్రయ్య, యూసఫ్, అజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆర్టిజన్స్ కార్మికులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

**సైఫాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిజన్స్‌లను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖలోని వివిధ విభాగాల్లో 20 వేల మందికిపైగా ఆర్టిజన్స్ పనిచేస్తున్నారని, వారు జేఎల్‌ఎంలుగా, సబ్ ఇంజనీర్లుగా, జూనియర్ అసిస్టెంట్‌లుగా, ఆఫీస్ సారిగ్రనేటర్స్‌గా దశాబ్దాలు తరబడి పనిచేస్తూ వస్తున్నారని జెఏసి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జెఏసి చైర్మన్ ఈశ్వర్‌రావు, ఎం.ఎ.వజీర్, వి.నరేందర్, సి.హెచ్.ఎల్లయ్య మాట్లాడుతూ డిమాండ్ల సాధన కోసం గురువారం ఆర్టిజన్స్ చేపట్టిన 'చలో విద్యుత్ సౌధ' కార్యక్రమాన్ని ప్రభుత్వం అడ్డుకుని పోలీసులతో అణిచివేసిందని, ఆనేక మందిని నిర్బందించి అరెస్టు చేయించిందని ఆరోపించారు. చలో విద్యుత్ సౌధ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవడం లేదని అధికారులు ప్రకటించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని ఆర్టిజన్స్‌ను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో 20 వేల మంది రోడ్లమీదకు వస్తారని హెచ్చరించారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు.



బంజారాహిల్స్‌లో జరిగిన ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

## ప్రాపర్టీ ట్యాక్స్ కోసం పిటిసి

**బేగంపేట ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

ఆస్తి పన్ను ప్రాపర్టీ ట్యాక్స్ సమస్యల పరిష్కారం కోసం ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం పీటీపీ కార్యక్రమాన్ని ఈ నెల 22 నుంచి మార్చి 29వరకు ప్రతి శనివారం ఉదయం గం 10ల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బేగంపేట సర్కిల్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు బేగంపేట సర్కిల్ డిప్యూటీ కమీషనర్ వి.సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పన్ను సమస్యలు పున;సమీక్ష అభ్యర్థనలు ఆస్తి పన్ను సవరణలు కోర్టు కేసులు టాక్స్‌కు సంబంధించిన ఏ సమస్య అయినా ఆఫీసుకు వచ్చి తెలియజేయాలని అన్నారు. ప్రాపర్టీ టాక్స్ పరిష్కార కార్యక్రమం ఈ నెల 22 నుంచి మార్చి నెల ఒకటి ,8,15,22,29తేదీల్లో ఉదయం గం 10ల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సర్కిల్ కార్యాలయంలో తీసుకోనున్నట్లు ఆయన వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డీసీ సమ్మయ్య కోరారు.

## గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ స్టాడింగ్ కమిటీ సభ్యుడినిగా జగదీశ్వర్‌గౌడ్

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

దశాబ్ధకాలం తర్వాత గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ స్టాడింగ్ కమిటీ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికవడం సంతోషంగా ఉందని మాదాపూర్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ స్టాడింగ్ కమిటీ సభ్యులుగా శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తామని, తన దృష్టికి వచ్చిన ప్రతి మౌళిక వసతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గ పరిధిలోని కాలనీ, బస్తీల అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టేలా చూస్తామన్నారు. తనపై నమ్మకంతో గ్రేటర్ హైదరాబాద్ స్టాడింగ్ కమిటీ సభ్యుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, దుద్దిల శ్రీధర్‌బాబు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీలకు ప్రత్యేకంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ స్టాడింగ్ కమిటీ సభ్యునిగా తనవంతు సేవలను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## తెలుగు భాషకు వన్నె తెచ్చిన ఘంటసాల బాలు పాటలు




ప్రముఖ గాయకుడు దాసరి శ్రీహరిలను సత్కరిస్తున్న కళాబ్రహ్మా, వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** విఖ్యాత గాయకులు ఘంటసాల ఎస్. పి.బాల సుబ్రహ్మణ్యం పాటలు తెలుగు భాష కు వన్నె తెచ్చాయని వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు అన్నారు. వారి పాటలో మాధుర్యం మాత్రమే కాక తెలుగు భాష ఉచ్చారణ భాష లోని అందం శ్రోతలకు అందించిందని అయన పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవ సందర్భంలో వీరి పాటలు ఎంపిక చేసుకోవటం సముచితంగా ఉందన్నారు. శుక్రవారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై వంశీ ఇంటర్నేషనల్ (ఇండియా) నిర్వహణలో ప్రముఖ గాయకుడు దాసరి శ్రీహరి సారథ్యంలో పాటకు పట్టాభిషేకం పేరిట ఘంటసాల బాల సుబ్రహ్మణ్యం సినీ గీతాలను వై.ఎస్ రామ కృష్ణ, ఇందును యన, నంది అవార్డుగ్రహీత సురేఖామూర్తి తదితరులు మధురంగా పాటలను ఆలపించారు. శ్రీహరి సహ గాయకులతో కలసి ఆలపించిన 'వాడిన పూలే వికసించేనే' పాటను సుమధుర స్వరంతో పాడారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వంశీ రామరాజు పాల్గొని గాయకులను సత్కరించి మాట్లాడారు. నేటి వారికి ఘంటసాల పాటలు వినిపిస్తే తెలుగు భాష పై మక్కువ పెరుగుతుందన్నారు. ఉత్తమ కార్యక్రమాలు చేసే వారికి వంశీ సంస్థల సహకారం అందిస్తామని తెలిపారు. సుధామయి వ్యాఖ్యానం చేసిన కార్యక్రమంలో సుంకరపల్లి శైలజ తదితరులు పాల్గొనగా నేమాని లలిత కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అప్పుల బాధతో వ్యక్తి అదృశ్యం

**ముషీరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** అప్పుల బాధ పడలేక ఒక వ్యక్తి ఇంటినుండి వెళ్లిపోయిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దోమలగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దోమలగూడలోని గగన్‌మహల్ వద్ద నివసించే జితేందర్ దస్వాని (53) భార్య ఐదు సంవత్సరాల క్రితం క్యాన్సర్ వ్యాధితో మృతి చెందింది. జితేందర్ ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ కొడుకుతో కలసి ఉంటున్నాడు. భార్య చికిత్స నిమిత్తం అప్పులు కావటంతో అవి తీర్చలేక జితేందర్ ఇబ్బందులు పడుతూ ఉన్నాడు. ఈ క్రమంలో ఈనెల 19వ తేదీ సాయంత్రం ఇంటి నుండి చెప్పకుండా జితేందర్ ఎక్కడకో వెళ్లి పోయాడు. బయటకు వెళ్లిన జితేందర్ తిరిగి రాకపోవటంతో ఆయన ఆచూకీ కోసం బంధువులు ప్రయత్నించారు. జితేందర్ ఆచూకీ దొరకకపోవటంతో శుక్రవారం దోమలగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జితేందర్ కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

# బుర్రకథ పితామహుడు షేక్ నాజర్

**-విశ్రాంత హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ కాశీవిశ్వేశ్వర్ రావు**



ప్రసంగిస్తున్న విశ్రాంత హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ కాశీవిశ్వేశ్వర్ రావు

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** ప్రజాదరణ కోల్పోతున్న ప్రాచీన కళ బుర్రకథకు కొత్త రూపు రేఖలు దిద్ది అందమైన ఆహార్యాన్ని సమకూర్చి బుర్రకథకు మహోన్నత వైభవాన్ని ప్రసాదించిన బుర్రకథ పితామహునిగా షేక్ నాజర్ ప్రసిద్ధి నొందారని విశ్రాంత హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ కాశీవిశ్వేశ్వర్ రావు అన్నారు. ఎందరో మహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభ నిర్వహణలో అధ్యక్షుడు కళా వి ఏస్ జనార్ధన మూర్తి అధ్యక్షతన షేక్‌నాజర్ సంస్మరణ సభ జరిగింది. ముఖ్యఅతిధిగా హాజరైన జస్టిస్ కాశీ విశ్వేశ్వర్ రావు మాట్లాడుతూ బుర్రకథ ద్వారా బొబ్బిలి యుద్ధం, పల్నాటి యుద్ధం, వీరాభిమన్యు, అల్లూరి సీతారామరాజు తదితర కథలలో నవరసాలు పండిస్తూ ప్రేక్షకులను ఉర్రూతలూగించే వారన్నారు. షేక్ నాజర్ నటుడు, ప్రజా రచయిత, గాయకుడు అన్నారు. పుట్టిల్లు, అగ్గి రాముడు చిత్రాలలో బుర్రకథలు చెప్పారని, నిలువు దోపిడీ, పెత్తందార్లు సినిమాలలో నటించారని, పూలరంగడు సినిమాకు అక్కినేని నాగేశ్వరావుకు బుర్రకథ నేర్పించారని తెలియజేశారు. నాజర్ రచించిన ఖిఆసామిఖి నాటకానికి ఆంధ్ర నాటక కళాపరిషత్‌లో ప్రథమ బహుమతి లభించిందని, ఆంధ్ర నాటక అకాడమీ వారు ఉత్తమ కళాకారుడు అవార్డు ప్రకటించారని, 1986లో పద్మశ్రీ అవార్డు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాహితి కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, సంఘసేవకులు వడ్లకొండ వెంకట రావు, గాయకుడూ వెంపటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబైన భ్రమరాంభ మల్లికార్జునస్వామి ఆలయం

**యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**



బోరబండ శ్రీశ్రీశ్రీ భ్రరాంభ మల్లికార్జునస్వామి దేవస్థానంలో శ్రీ మల్లన్నస్వామి జాతరకు ముస్తామైన ఆలయం

బోరబండ ఎన్ఆర్ఆర్‌పురం సైట్2 కాలనీలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి ప్రాంగణంలో శ్రీ మల్లన్న స్వామి జాతర, 17వ కళ్యాణ మహోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈనెల 22 శనివారం నుంచి 24 సోమవారం వరకు ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మానుక మహేష్‌యాదవ్ తెలిపారు. ఈనెల 22 శనివారం ఉదయం 5 గంటలకు గంగా తెప్పోత్సవం, 23 ఆదివారం ఉదయం 11.15 గంటలకు స్వామి వారి కళ్యాణం, భక్తులకు పెద్దఎత్తున అన్నదానం, మధ్యాహ్నం 1 గంటలకు పెద్దపట్నం, మధ్యాహ్నం 2 గంటలకు అగ్ని గుండాలు, గొలుసు తెంపుట, సాయంత్రం 4 గంటలకు మలన్నస్వామి బోనాలు, సాయంత్రం 6 గంటలకు ఎల్లమ్మతల్లి బోనాలు, 24 సోమవారం ఉదయం 8 గంటలకు నాగవల్లితో ఉత్సవాలతో ముగుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మఖ్యసలహాదారులు కట్టెల శ్రీనివాస్ యాదవ్, సలహాదారులు గొంటి కృష్ణయాదవ్, మూనుక మహేష్ యాదవ్, వైస్ చైర్మన్ మేరిగె శివన్న యాదవ్, అధ్యక్షులు సలేంద్రి ఆంజనేయులు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల శంకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తిరాజు వీరేష్ యాదవ్, కోశాధికారి సర్వ శ్రీనివాస్‌తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

**- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**



భరత్‌గౌడ్‌ను సత్కరిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

నగరంలో బిజెపి మరింత బలోపేతం కోసం కార్యకర్త, నాయకులు పనిచేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. శుక్రవారం బిజెపి బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన గుండగౌని భరత్‌గౌడ్‌ను ఘనంగా సత్కరించి అభినందించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ భరత్‌గౌడ్ కలిసారు. అనంతరం సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్‌గౌడ్ మాట్లాడుతూ ఈ పదవి తనపై మరింత బాధ్యత పెంచిందని, పార్టీ పటిష్టత కోసం అంకితభావంతో చేసిన సేవలకు గుర్తింపు లభించిందన్నారు. తనకు పదవి కల్పించినందుకు కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, పార్టీ ఇంచార్జ్ బన్సాల్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్‌లు అందజేత

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**

గాంధీ మెడికల్ కాలేజీ రీజినల్‌ట్రైనింగ్ సెంటర్‌లో గత మూడు రోజులుగా కొనసాగుతున్న బేసిక్ కోర్స్ ఇన్ మెడికల్ ఎడ్యుకేషన్‌శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. శుక్రవారం చివరి రోజున డీఎమ్ఈ (అకాడమిక్) డాక్టర్ శివరామ్‌ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మూడు రోజుల ట్రైనింగ్‌శిభిరంలో పాల్గొన్న 25 మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్స్, సూపరింటెండెంట్‌లు, ఫ్యాకల్టీలకు సర్టిఫికెట్లను అందచేశారు. గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.కే.ఇందిరా, ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజకుమారి, కో కన్వీనర్ డా.సుబోధ్, డా.జలగం తిరుపతి రావులు పాల్గొన్నారు.

## బిర్యానికి డబ్బులు అడిగారని హోటల్ సిబ్బందిపై దాడి

**తార్నాక, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**

బిర్యాని కి డబ్బులు అడిగారని హోటల్ సిబ్బంది పై ఓ దుండగుడు దాడిచేసిన సంఘట లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీ సుల కథనం ప్రకారం గురువారం రాత్రి స్థానికంగా ఉండే ఓ దుండగుడు లాలాగూడ లోని సూపర్ స్టార్ హోటల్‌కు వచ్చి బిర్యాని తిన్నాడు. తాను తిన్న బిర్యానికి హోటల్ సిబ్బంది డబ్బులు అడగడంతో ఇనుప రాడ్డుతో హోటల్ ఫర్నిచర్ ధ్వంసం చేయడంతో పాటు సిబ్బంది పై దాడికి దిగాడు. ఈ ఘటనతో హోటల్ సిబ్బందికి తీవ్రగాయాలు, ఆసుపత్రికి తరలించాడు. దాడి చేసిన అనంతరం దుండగుడు పారిపోయాడు. దీంతో హోటల్ యాజమాన్యం పిర్యాదు మేరకు లాలాగూడ పోలీసులు కేసు నమోదు చేసి దాడికి పాల్పలడిన వ్యక్తి కోసం గాలిస్తున్నారు. తరుచు హోటల్‌కు దాడికి పాల్పడిన వ్యక్తి వస్తున తనకు బిర్యాని ఇవ్వాలని బెదిరిస్తున్నాడని, ఇవ్వకపోతే దాడులకు దిగుతున్నాడని హోటల్ సిబ్బంది పేర్కొన్నారు.


**PUBLIC NOTICE**

**IN THE HON'BLE COURT OF THE XXIV ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**
**I.A. No. 653 OF 2024 IN O.S. No. 36 OF 2021**

BETWEEN:
1. Shri. P Raviprasad S/o. Sri. Radha Krishna Murty, aged about: 58 years Occupation: Advocate, R/o. H. No. 14, 2nd Phase, Vasantha Valley, Whitefield's Kondapur, Hyderabad - 500084.
2. Smt. Sundari R. Pisupati W/o. P Raviprasad, aged about 52 years Occupation: Advocate, R/o. H. No. 14, 2nd Phase, Vasantha Valley, Whitefield's Kondapur, Hyderabad – 500084.
3. Dr. Raju's Institute of Ayurveda Pvt Ltd, R/o. 8/19, Bahar-A, Sahara States Mansoorabad, LB Nagar, Hyderabad, rep. by Harsha Vardhana Raju D.
4. Shri. Anandeshi Bal Narsing Rao, S/o. Narsing Rao, aged about 33 years, R/o. Plot No. 155, Secretariat Colony, Tirumala Hills, Puppalguda, Rajendranagar, Ranga Reddy District.
5. E. Shri. Anandeshi Mahesh S/o. Late. Balram, aged about 42 years, R/o. Plot No. 8-1-194/1 Shaikpet, Hyderabad.
... Petitioners / Plaintiffs

AND

1. J-foundation, registered office No.114/1987 represented by its Managing Director having its office at 10-1-1200, 2nd floor, UNI Building, AC Guards, Masabtank Road, Hyderabad - 500004.
2. The Secretary, J-foundation, registered with Regd. No. 114/1987, Office at 10-1-1200, 2nd floor, UNI Building, AC Guards, Masabtank Road, Hyderabad - 500004.
... Respondents / Defendants

Whereas the Petitioners / Plaintiffs have filed the above Interlocutory Application 653/2024in Original Suit 36/2021before the Hon'ble XXIV Additional Chief Judge at City Civil Court, Hyderabad for amendment ofDecree passed in O.S. No. 36 of2021, dated 23.02.2023.
Any person(s), or anyone having any claim, right, objection against the granting of amendment of Decree in respect of the matter of the Interlocutory Applications, in whatsoever manner, are hereby called upon to appear before the Hon'ble Court on or before 18.03.2025 at 10:30 am either in person or through an Advocate.Failing to appear may result in the matter being decided ex-parte against you.
**(BY ORDER OF THE HON'BLE XXIV ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD IN IA No. 653/2024 in OS No. 36/2021)**
Sd/-
**N. Chetan Kumar Advocate,** 8th Floor, Western Pearl (Beside Google Building) Kondapur, Hyd-500084 **Ph. 9885868628.**

**IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL**
**O.S. NO. 89 OF 2024**

BETWEEN:
Bhupatiraju Sri krishna, ...Plaintiff
AND
Dandu Abhinash and others ...Defendants
To,
3. Reddy Industries, H.No. 1-34-44, Ananda Nagar Colony, Bowenpally, Secunderabad, Telangana - 500 009. Rep by its Partners. ...Defendant No.3

**NOTICE**

Whereas the Plaintiff filed the above suit for declaration and perpetual injunction against the Defendants including Defendant No.3. The Hon'ble Court has directed the Plaintiff to serve notice to the Defendant No.3 through paper publication. In compliance with the Hon'ble Court's direction, notice is hereby given to appear before the Hon'ble Court in person or through a duly instructed Advocate, in the above suit, on 24.02.2025 at 10:30 A.M.
Please take notice that if you fail to appear before the Hon'ble Court, the matter will be decided ex-parte against you, the Defendant.
**// BY ORDER OF THE HON'BLE COURT //**
Sd/-
**K. PRATIK REDDY, B. NARENDAR REDDY**
**K. SNEHA REDDY, N. BHAVYA, T. PREETI**
(ADVOCATES)
#102, Esteem Diamond, D.No. 6-3-354/82, Hindi Nagar, Near Sai Baba Temple, Punjagutta, Hyderabad - 500082.
**Ph: 9959218181, Tel No: 040-31630463**

**IN THE COURT OF THE XII TH ADDITIONAL CHEIF JUDGE CITY CIVIL COURT; SECUNDERABAD**
**O.S.No 13 of 2025**

Between:-
1. **Smt. Usha Jaju,** W/o Late. Sri. Damodar Jaju, aged 70 years, Occ: House wife,
2. **Mr. Anuj Jaju,** S/o Late. Sri. Damodar Jaju, Aged 40years, Occ: Business,
Both R/o H.No.3-3-563, Mahankali Temple St, Mahankali Road, Secunderabad.
3. **Smt. Archana Arun Kabra,** W/o Sri Arun Kabra, D/o Late. Sri. Damodar Jaju, Aged 43years, Occ: House wife, R/o H.No.3-1-496, Kabra Hospital, Vazirabad, Nanded.
4. **Smt. Arpita Ajit Singhvi** W/o Sri. Ajit Singhvi, D/o Late. Sri. Damodar Jaju, Aged 42years, Occ: House wife, R/o H.No.31/31, Kapada Bazar, Mahaprabhuji Marg, Ahmed Nagar, Maharstra. **...PLAINTIFFS**
AND
1. **The Tahsildar/Mandal Revenue Officer,** Secunderabad Mandal, Minister Road, Secunderabad.
2. **ALL CONCERNED. ...DEFENDANTS**
To,
**All Concerned**
This is to inform All by this public notice that the plaintiffs herein have filed the above suit for Declaring them as the Legal heirs of Late. Sri. Damodar Jaju who expired on 23-09-2011 as they are the only Legal heirs of the deceased. The above suit is posted to **12-03-2025 at 10.30 A.M.** before the aforesaid Honorable Court. Those who have any objection for declaring them may appear in person or through advocate on the aforesaid date, otherwise it is deemed there are no objections, and the matter will be decided Exparte.
"BY ORDER OF COURT"
**M/s G.B.S. Prasad, G. Ravichandran, Advocates**
1-8-63, J.N. Colony, P.G. Road, Secunderabad.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSION JUDGE SUM FAMILY COURT, MEDCHAL - MALKAJGIRI DISTRICT AT : KUSHAIGUDA**
**O.S. No. 19 OF 2025**

Between:-
Avadhanam Ramesh and others ....**Plaintiffs**
**AND**
District Collector, Tahsildar, Kapra Mandal, Medchal Malkajgiri and others ...**Defendants**
To,
All Concerned ....**Defendants**

**NOTICE**

That the above named Plaintiffs have filed the above said suit for Declaration of Legal Heirs of deceased Late. Avadhanam Chandramouli who died on 11-1-2011 and the said matter is posted on **10-03-2025**. If any person/s are having any claim or objection, then they may appear before the above said Hon'ble Court on **10-03-2025 at 10.30 A.M.** either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.

**SCHEDULE OF PROPERTY - I**

All that House No.18 MIG,(Municipal No 5-3-18) admeasuring 355Sq Yard or 296.81 SqMtrs with built up area of 822.00 Sq Feet of RCC, situated at Meerpet Village(Moula Ali Housing Scheme) within the limit of GHMC Kapra Circle-1 Uppal Madal Ranga Reddy District Andra Pradesh and bounded as follows

| | |
|---|---|
| NORTH | : HOUSE NO 19/MIG |
| SOUTH | : HOUSE NO 17/MIG |
| EAST | : 60'-0"WIDE ROAD |
| WEST | : ROAD |

**SCHEDULE OF PROPERTY - II**

All that the Western Part of Plot No A-23, in Survey No 496, admeasuring 222 Sq Yard or 185.59 Sqmtrs (out of 486 Sq Yard or 406.34 SqMtrs) situated at Block No 4, Prashanth Nagar, Kapra under GHMC Kapra Circle and Medchal Malkajgiri District Telangana State, and bounded on the :

| | |
|---|---|
| NORTH | : PLOT NO A-22 |
| SOUTH | : 30' WIDE ROAD NO-5 |
| EAST | : REMAINING EASTERN PART OF PLOT NO A23 |
| WEST | : PLOT NO A-20 |

**// By Order of The Hon'ble Court //**
**Sd/- MANVI SRIVASTAVA, ADVOCATE**

## తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం పన్ను చెల్లింపు



**తుర్కయంజాల్ ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)**
తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం తమకు చెందిన 10 ఆస్తులకు సంబంధించి మున్సిపల్ పన్ను రూ. 8,66,604/ చెక్కు రూపంలో మున్సిపాలిటీ అధికారులకు అందజేయబడింది. ఈ చెక్కును టెస్కాబ్ వైస్ చైర్మన్ మరియు డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ఈ చెక్కును మున్సిపల్ అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ ప్రతి పౌరుడు సకాలంలో పన్ను చెల్లించాలి అని సూచించారు. పన్నుల ద్వారా దేశం మరియు రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ సహకార సంఘం సెక్రటరీ వై. రాందాస్, మున్సిపాలిటీ అధికారులు శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్, మంజుల,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు ఆదర్శం శివాజీ మహారాజ్ : రామన్ సింగ్



ర్యాలీ నిర్వహిస్తున్న బీజేవైఎం రాష్ట్ర నాయకులు రమణ్ సింగ్ తదితరులు

**మలక్ పేట ,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** నేటి యువతికి ఆదర్శం శివాజీ మహారాజ్ అని బీజేవైఎం రాష్ట్ర నాయకులు రమన్ సింగ్ పేర్కొన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకుని రమన్ సింగ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చత్రపతి శివాజీ మహారాజ్ బైక్ రాలిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి విచ్చేసి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో గొప్ప యోధులుగా సువర్ణ అక్షరాలతో లిఖించబడిన పేర్లలో చత్రపతి శివాజీ మహారాజ్ కు ఎంతో ప్రత్యేకత ఉందని పేర్కొన్నారు. దేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన గొప్ప ధీరుడు అని కొనియాడారు. శివాజీ మహారాజ్ జీవితం నేటి యువతకు ఎంతో స్పూర్తిదాయకమని తెలియజేస్తూ వారి ఆశలు, ఆశయాలను కొనసాగించాలని కోరారు. అనంతరం భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాష్ చందర్ జి, సూరజ్, హరీష్ సింగ్, సుధీర్ రెడ్డి, గోపి, సంపత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మేరు కులస్తులకు చట్టసభలో ప్రాతినిధ్యం కల్పించాలి: శ్రీనివాస్



ర్యాలీ నిర్వహిస్తున్న పోల్కం శ్రీనివాస్ తదితరులు

**మలక్ పేట ,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
మేరు కులస్తులకు రాజకీయపరంగా చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని మేరు యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. మేరు కార్పొరేషన్ ప్రకటించి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు నియామకాలు చేపట్టలేదని, మేరు కులస్తులకు ఇప్పటివరకు ఆర్థికంగా, రాజకీయపరంగా చట్టసభలో గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ పోల్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే మేరు కులస్తులకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్,ప్రశాంత్,నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం



**నేరేడ్ మెట్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** మల్కాజ్గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర భాషలెన్ని నేర్చుకున్నా మాతృభాషను మాత్రం మర్చిపోకూడదని సందేశాన్నందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సారస్వత పరిషత్తులో తెలుగు సహాయాచార్యులుగా పని చేస్తున్న డా గజవెల్లి ఈశ్వర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాతృ భాషలో పిల్లవానికి ఉన్నటువంటి సృజనాత్మకత ఇతర భాషలలో ఉండదని, విశ్వ భాష ఇంగ్లీషును నేర్చుకుంటూనే మాతృభాషకు కూడా ప్రాధాన్యాత నివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డా అడవి రాజు, బి. శోభన్ బాబు, డా జగన్, డా. రాజేశ్ కుమార్, డా అహల్యా, డా స్వాతి, డా వెంకట్ రెడ్డి, తిరుమలేశ్, మీనయ్య, వెంకట రెడ్డి, వినోద్ ఇతర అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## బాంబు ఘటన మృతులను ప్రభుత్వం ఆదుకోవాలి: శశిధర్



మృతుల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** దిల్ సుక్ నగర్ బాంబు పేలుళ్ల ఘటన మృతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంటీ టెర్రరిజం ఫోరం చైర్మన్ రావినూతల శశిధర్ డిమాండ్ చేశారు. దిల్ సుక్ నగర్ బాంబు పేలుళ్ల ఘటనలో మృతి చెందిన వారికి శుక్రవారం దిల్ సుక్ నగర్ చౌరస్తాలో ఆంటీ టెర్రరిజం ఫోరం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఇస్లామిక్ మతోన్మాదాన్ని ఉక్కు పాదంతో అణచివేయాలని పిలుపునిచ్చారు. బాంబు పేలుళ్ల ఘటనలో మృతి చెందిన కుటుంబాలను ఎందుకు ఆదుకోవడం లేదని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడ ఉగ్ర కోణం వెలికి తీసిన అందులో హైదరాబాద్ మూలాలు బయటపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఓటు బ్యాంకు బుజ్జగింపు రాజకీయాలు మానుకొని ఉగ్రవాద మూలాలను ఉక్కుపాదంతో అణచివేయాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ రోహింగియా ముస్లింలకు హైదరాబాద్ అడ్డాగా మారిందని వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిఎఫ్ నాయకులు నవీన్, అనంత చారి, మనోజ్, మహేష్, సుధీర్, రాజేందర్, రాజు, శ్రీశైలం, పాండు, బద్రీనాథ్, అనిల్ పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలి



**నేరేడ్ మెట్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** విద్యాశాఖ గుర్తింపు, అనుమతులు లేకుండా అక్రమంగా నడుస్తూ, 2025 విద్య సంవత్సరానికి ముందుగానే అడ్మిషన్లు చేపడుతున్న మల్కాజిగిరి మండలం సాయినాథ్ పురం లో గల శ్రీ చైతన్య పాఠశాలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ ఫిర్యాదు మేరకు శ్రీ చైతన్య పాఠశాల వద్ద ధర్నా నిర్వహించగా, మల్కాజిగిరి మండల విద్యాశాఖాధికారి సురేష్ అడ్మిషన్లు, కార్యకలాపాలు చేపడుతున్న గదిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ఈ శ్రీచైతన్య పాఠశాల 2025 విద్యాసంవత్సరంకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేపట్టి విద్యార్థుల ను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గుర్తింపు లేని పాఠశాలల జాబితాను విడుదల చేసి, తల్లిదండ్రులలో చైతన్యం తేవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివానంద్ , టీఎన్ఎస్ఎఫ్ మల్కాజిగిరి నేత హరి, ఏ ఐ వై ఎఫ్ సంజయ్, భరత్,శ్రీను పాల్గొన్నారు.

**మల్కాజిగిరి మండల విద్యాశాఖాధికారి సురేష్ వివరణ:**
ఈ శ్రీచైతన్య పాఠశాలకు ఎటువంటి అనుమతులు లేవని, యాజమాన్యం యథేచ్చగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ పాఠశాలలో 2025 విద్య సంవత్సరానికి విద్యార్థులను తల్లిదండ్రులు చేర్చవద్దని వారు సూచించారు. ఈ పాఠశాలపై పై స్థాయి అధికారులకు నివేదికను ఇస్తామని వారు తెలిపారు.

# రామంతాపూర్‌లో బిసి కమిషనర్ చైర్మన్ నిరంజన్ పర్యటన



రామంతాపూర్‌లో పర్యటిస్తున్న బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్, అకారపు అరుణ్ పటేల్ తదితరులు

**రామంతాపూర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లో శుక్రవారం బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ పటేల్, డిసి అంజనేయులు తదితరులు పలు ప్రాంతాల్లో పర్యటించి బిసి కులగణన సర్వే తీరును పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్, అకారపు అరుణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బిసి కులగణన సర్వే విజయవంతంగా సాగుతుందని, ఇప్పటి వరకు 56 శాతం పూర్తి చేశామని తెలిపారు. సర్వేకు వచ్చిన సమయంలో పూర్తి వివరాలు అందించాలని కోరారు. ప్రభుత్వం రెండోసారి ఈ సర్వే చేయిస్తుందని, ఈనెల 16 నుంచి 26వ తేది వరకు సర్వే కొనసాగుతుందని తెలిపారు. సర్వేలో పాల్గొనని వారు టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్‌కు అనుగుణంగా సిఎం రేవంత్‌రెడ్డి బిసి కులగణన చేపడుతున్నారని, సర్వే పూర్తి స్థాయిలో చేపడుతామని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జీ ఎం. పరమేశ్వర్‌రెడ్డి సహకారంతో సర్వే చేపడుతున్నామని అకారపు అరుణ్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి అంజనేయులు, స్థానిక నేతలు డి.కనకయ్య, బిళ్లకంటి యాదయ్య, శ్రీనివాసాచారి, కాలనీ అధ్యక్షుడు మురళీ ముదిరాజ్, రామరావు, చంద్రుడు, బాలయ్య, రాఘవేందర్, సిద్దులు, గడ్డం నరసింహా, రాజపు, సంపత్, గంగాధర్, శ్రీరాములు, సోమయ్య, శివ, భాను, చోటే, కనకయ్య, ప్రకాష్, లక్ష్మి, పావని, పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైనేజీ మంజూరు చేయాలి: పవన్



కమిషనర్ ఇలంబర్తికి వినతిపత్రం అందజేస్తున్న పవన్ కుమార్

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**
కొత్తపేట డివిజన్ మూసి నదికి అనుకుని ఉన్న లోతట్టు ప్రాంతం అని వర్షాకాలం లో భారీ ఎత్తుల వరదలు సంభవిస్తాయని, కాలనీలో బాక్స్ డ్రైనే జ్ మంజూరు చేయాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయ కోటి పవన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూ నాగోల్, సమత పురి, రాఘవేంద్ర కాలనీ, మోహన్ నగర్, గాయత్రి పురం కాలనీ, నాగే శ్వర్ నగర్ కాలనీ, శ్రీరామలింగేశ్వర కాలనీలలో బాక్స్ డ్రైనేజ్ ఏర్పాటు చేయలని రాబోయే వర్షాకాలం దృష్ట్యా బాక్స్ డ్రైనేజ్ పనులు పూర్తి చేసేలా చూడాలని కోరారు. డివిజన్‌లోని కమ్యూనిటీ హాల్ మరమ్మ తులు, అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు. పారిశుధ్య సమస్యలు ఎక్కువగా నెలకొన్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు

## చిలుకానగర్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** చిలుకానగర్ సబ్‌స్టేషన్ పరిధిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా శనివారం వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎఇ వినయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సాయినగర్ సబ్‌స్టేషన్ పరిధి లోని ఆర్ఎన్ఎస్ కాలనీ పీడర్ పరిధిలోని సాయినగర్, ఆర్ఎన్ఎస్ కాలనీ, రాయల్ మెడోస్, డ్రీమ్ హోమ్స్, అమ్మసాని వెంక టొరెడ్డి కాలనీ, పద్మావతి కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం పది గంటల నుంచి మ ధ్యాహ్నం ఒంటి గంట వరకు, అదే విధంగా దేవేందర్‌నగర్, అంబేద్కర్‌నగర్, గౌతమినగర్, రాజీవ్‌నగర్, జ్యోతినగర్, వీరారెడ్డికాలనీ, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎఇ తెలిపారు.

# అందెల శ్రీరాములు యాదవ్‌ను కించపరిచిన బిఆర్ఎస్ నేతలపై బిజెపి ఆగ్రహం



బిఆర్ఎస్ నేతల తీరును ఖండిస్తున్న నడికుడ యాదగిరి, చిత్రం శ్రీనివాస్, రామకృష్ణారెడ్డి, వీరకర్ణారెడ్డిలు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజా సమస్యలపై పోరాడుతున్న మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్‌ను కించపరుస్తూ వ్యక్తిగత దూషణలు చేసిన బిఆర్ఎస్ నాయకులపై బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర బిజెపి ఓబిసి మోర్చా కార్యదర్శి, బడంగ్‌పేట్ మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, సీనియర్ నాయకుడు చిత్రం శ్రీనివాస్, కార్పొరేషన్ బిజెపి-1, 2 అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణారెడ్డిలు మాట్లాడుతూ కార్పొరేషన్‌లోని కాలనీల సమస్యలు, పార్కు స్థలాలు, ప్రభుత్వ స్థలాలు, నాలాల కబ్జాలపై ధర్నా జరిపి నిరసన వ్యక్తం చేసి కార్పొరేషన్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పిస్తే బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. కార్పొరేషన్‌లో కబ్జాదారులను పెంచి పోషిస్తున్నారనీ నాలాలు కబ్జాలు చేసి డ్రైనేజీ వ్యవస్థలను నాశనం చేశారని వారు దుయ్యబట్టారు. కబ్జాలపై ప్రశ్నించి ప్రజా సమస్యలను తీర్చాలని డిమాండ్ చేసిన అందెల శ్రీరాములు యాదవ్‌పై లేనిపోని ఆరోపణలు చేయడాన్ని వారు ఖండించారు. కలెక్టర్, కమీషనర్, టిపిఒ బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో నాలా కబ్జాలపై చర్యలు తీసుకొని డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

## విద్యార్థులకు వాక్చాతుర్యం ఉండాలి : నారాయణ జిఎం గోపాల్‌రెడ్డి



వక్తృత్వపు పోటీల్లో బహుమతులు అందుకున్న నారాయణ విద్యార్థులు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** విద్యార్థులకు వాక్చాతుర్యం ఉండాలని నారాయణ పాఠశాల జిఎం గోపాల్‌రెడ్డి అన్నారు. మీర్‌పేట్‌లోని నారాయణ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలలో శుక్రవారం హయత్‌నగర్, జల్‌పల్లి, మీర్‌పేట్ బ్రాంచిలకు చెందిన విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మీర్‌పేట్ బ్రాంచి ప్రిన్సిపాల్ పి.బాబ్జి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిఎం గోపాల్‌రెడ్డి, ఎజిఎం రవీంద్రబాబులు హాజరై జ్యోతి ప్రజ్వలను చేసి సభా వేదిక కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ మాట్లాడడం మనిషికి లభించిన గొప్ప వరమని అన్నారు. విద్యార్థి దశలోనే వాక్చాతుర్యాన్ని పెంపొందించుకొని భవిష్యత్తులో మంచి వక్తలు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా నారాయణ బ్రాంచిలకు చెందిన విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విజేతలకు షీల్డులు, మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్టేట్ ఇంఛార్జి ముంతాజ్, హై స్కూల్ ఆర్అండ్‌డి హెడ్ శివరంజని, ఈ-ఛాంప్స్ ఆర్అండ్‌డి మహేశ్వరి, ప్రిన్సిపాల్లు,, ఈ-కిడ్స్ ఆర్అండ్‌డి మీనా, కో-ఆర్డినేటర్లు, సాఫ్ట్ స్కిల్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన వారు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకే సిఎం రిలీఫ్ ఫండ్: పారిజాత నర్సింహారెడ్డి



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న పారిజాత నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**
పేదలకు వరం సిఎం సహాయనిధి అని బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు తీవ్ర అనారోగ్యానికి గురైన బాలాపూర్ గ్రామానికి చెందిన జెట్ట బిక్షపతి వైద్య చికిత్సల నిమిత్తం జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో మంజూరు చేయించిన సిఎం రిలీఫ్ ఫండ్ రూ. 60 వేలకు సంబంధించిన చెక్కును శుక్రవారం అందజేశారు. బాలాపూర్‌లోని తమ కార్యాలయంలో పారిజాత నర్సింహారెడ్డి చెక్కును అందజేశారు. ఆమె మాట్లాడుతూ అర్హులైన పేదల వైద్య చికిత్సలకు సిఎం రిలీఫ్ ఫండ్ అందించడం హర్షణీయమ న్నారు. కాగా చెక్కు అందుకున్న బిక్షపతి కుటుం బీకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్లాట్ల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించడంతో దరఖాస్తుదారులకు ఊరట : మల్లారెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** అక్రమ లేఔట్‌లలో ప్లాట్ల క్రమబద్ధీకరణకు సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశం కల్పించడం దరఖాస్తుదారులకు ఊరట కలిగించిందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్మాస్‌గూడ నవారు మల్లారెడ్డి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేసిన పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్‌కు కాంగ్రెస్ సర్కార్ పచ్చ జెండా ఊపి అందుకు సంబంధించిన జిఒను విడుదల చేయడం హర్షణీయమని ఆయన తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని ఆయన స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ పాలనలో అక్రమ లేఔట్ల పేరుతో ఓపెన్ ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయకపోవడం, ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తు చేసుకున్న వారికి అనుమతులు రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా భూయజమానులు, ప్లాట్ల కొనుగోలుదారులు మానసిక ఇబ్బందులకు గురయ్యారని ఆయన అన్నారు. అయితే వారి ఇబ్బందులను తొలగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌కు గ్రీన్ సిగ నల్ ఇవ్వడంతో అంద రూ హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులకు నవారు మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎం సహాయనిధి చెక్కులు అందజేత



చెక్కును అందిస్తున్న పండుగుల రాజు

**హయత్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కా oగ్రెస్ పార్టీ నాయకులు పండుగుల రాజు, 9వ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి విజేందర్‌రెడ్డి అన్నారు. అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చేరిన 8వ వార్డుకు చెందిన కొమ్ము జంగమ్మకు 34వేలు, 4వ వార్డుకు చెందిన పి.రంగారెడ్డికి 45 వేలు వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధి నుంచి మంజూరు కాగా.. ఇబ్రహీంపట్నంఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదేశానుసారం శుక్రవారం పండుగుల రాజు, విద్యావతి విజేందర్‌రెడ్డి లబ్ధిదారులకు సంబంధిత చెక్కులను అందించారు.

## ఘనంగా ముగిసిన ప్రత్యంగిరా బ్రహ్మోత్సవాలు



పల్లకి సేవలో పాల్గొన్న శ్రీనివాస్ తదితరులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** ఆర్కే పురంలోని కుర్తాల పీఠ శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమంతో ముగిశాయి. కోలాట నృత్యం, భక్తి సంగీతము, సన్నాయి మేళ తాళాలతో, వందలాది మహిళల నాట్యముతో అమ్మవారి పల్లకీ సేవ కనుల పండుగగా ముందుకు సాగింది. ఆర్కేపురం పరిసర కాలనీల గుండా సాగిన పల్లకి సేవ లో భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. బ్రహ్మోత్సవాలలో విచ్చేసిన వేలాది భక్తులకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సువర్ణలత, అరుణ, హేమ , విజయలక్ష్మి, నీలిమ, రాధా, అర్చన, సురేఖ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన వైశ్య సంఘం నాయకులు



రేవంత్ రెడ్డిని కలిసిన దయానంద్ గుప్తా, ఉప్పల శ్రీనివాస్ గుప్త

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డిని ఆర్యవైశ్య సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు అంశాల గురించి ముఖ్యమంత్రితో నాయకులు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాలువ సుజాత గుప్తా, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు గంజి రాజమౌళి గుప్తా,ఏం. శ్యామ్, రామకృష్ణ, చకిలం రమణయ్య తదితరులు ఉన్నారు.

## ఎస్వీకేను పరామర్శించిన మంత్రి తుమ్మల



ఎస్వీ కృష్ణా ప్రసాద్ ను పరామర్శిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే గుండె ఆపరేషన్ చేయించుకున్న కాంగ్రెస్ నాయకుడు ఎస్వి కృష్ణ ప్రసాద్ ను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పరామర్శించారు. శుక్రవారం ఉదయం దిల్ సుక్ నగర్ లోని ఎస్వీ కృష్ణ ప్రసాద్ నివాసానికి మంత్రి వచ్చి ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి లు కూడా కృష్ణ ప్రసాద్ ను పరామర్శించారు.

## రైతులకు పాసుపుస్తకాలు ఇచ్చేంతవరకు పోరాటం



ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

**అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** అనాజిపూర్ గ్రామంలో రైతులకు అసైన్‌మెంట్ చేసిన భూములకు సంబంధించి పాసుపుస్తకాలను ఇవ్వాలని కోరుతూ సీపీఎం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సీపీఎం ఆధ్వర్యంలో రైతులు శుక్రవారం గ్రామపంచాయతీ కారా ్యలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈసం దర్భంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ... సర్వేనెం బరు 281, 275, 276, 278లో 125 ఎకరాల భూమిని ఒక్కొక్కరికి ఎకరం చొప్పున 1991లో పట్టా సర్టిఫికెట్లు ఇచ్చినట్లు తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆన్‌లైన్‌లో రైతుల పేర్లు లేకపోవడంతో రైతుబంధు, రైతుబీమా వంటివి రైతులకు వర్తించడంలేదన్నారు. సమీపంలోనే రామోజీ ఫిల్మ్‌సిటీ ఉండడంతో భూమిరేట్లు ఎక్కువగా ఉన్నాయని దీంతో రైతుల నుంచి భూములు లాక్కొనే యత్నంలో పాసుపుస్తకాలు ఇవ్వకుండా చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు భూమిపై హక్కు లేకపోవడంతో వారి పిల్లల పెళ్లిళ్లు, చదువుల కోసం విక్రయాలు చేసు కోలేక పోతున్నారని తెలిపారు. రైతులకు పాసుపుస్తకాలు ఇచ్చేంత వరకు ఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామన్నారు. పార్టీ మండల కమిటీ కార్యదర్శి ఏర్పుల నర్సింహ మాట్లాడుతూ... రైతులకు న్యాయం చేయనిపక్షంలో రాన్నున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలువనీయమన్నారు. కార్యక్రమంలో నాయ కులు బోడసామిల్, సిహెచ్ జంగయ్య, వెంకటేష్, రాములు, గుండెశివ, ఆలేటిఆటం, వర్గాల బాలరాజు, పెండ్యాల బిక్షపతి పాల్గొన్నారు.

## తార్నాక డివిజన్‌లో రంజాన్ ఏర్పాట్లపై మైనారిటీల వినతి



డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న

**తార్నాక, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** తార్నాక డివిజన్‌లో రంజాన్ ఏర్పాట్లపై మైనారిటీలు శుక్రవారం తార్నాకలోని డిప్యూటీ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. రంజాన్ పండుగ నేపథ్యంలో తార్నాక డివిజన్‌లోని పలు మసీదుల వద్ద తగిన ఏర్పాట్లు చేపట్టాలని తార్నాక డివిజన్ ముస్లిం మైనారిటీస్ కమిటీ వారు నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డికి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిలకు కోరారు. ఈ సందర్భంగా, డిప్యూటీ మేయర్ స్పందిస్తూ, తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి, అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ముస్లిం మైనారిటీల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## జలమండలి ఎండితో ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బేటి



జలమండలి ఎండి అశోక్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** జలమండలి ఎండి అశోక్‌రెడ్డితో శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బేటి అయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వాల్సిందిగా కోరారు. నియోజకవర్గంలో డ్రైనేజీ, మంచినీటి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సూచించారు. పెండింగ్ పనులకు నిధులు ఇవ్వాలని కోరారు. అనేక కాలనీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, నేతలు గంధం నాగేశ్వర్‌రావు, భైరి నవీన్‌గౌడ్, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్‌కు రూ.1.95 కోట్ల నిధులు : రజితరెడ్డి



కాలనీ నేతలకు ప్రొసిడింగ్ పత్రాలు అందజేస్తున్న కార్పొరేటర్ ఎం. రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్‌కు ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు విడుదల చేసిందని స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మల్లికార్జుననగర్, శేషసాయినగర్ కాలనీల మీదుగా వెళుతున్న నాలా రిటర్నింగ్ వాల్ ఏర్పాటుకు మంజూరైన నిధుల ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్‌కు ప్రభుత్వం మరోసారి భారీగా నిధులు మంజూరు చేసిందని, కాలనీలకు నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం రూ.1.95 కోట్ల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. నాలా వల్ల రెండు కాలనీ ప్రజలకు ఇబ్బంది తప్పుతుందని, పనులు పూర్తి అయితే సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతుందని తెలిపారు. సిసి రోడ్లకు రూ.1.55 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంఘం నేతలు నర్సయ్య, సత్తిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భీమా నాయక్, అంబటి ప్రభాకర్, సురేష్, ఆనంద్, ప్రభు, సల్ల ప్రభాకర్‌రెడ్డి, గాలయ్య, ఓబుల్‌రెడ్డి, గోపి నాయక్, నాగేశ్వర్‌రావు, దీపక్, శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ రహదారికి నిధులు మంజూరు : బన్నాల గీత



నగర మేయర్ విజయలక్ష్మిని సత్కరిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** చిలుకానగర్ ప్రధాన రహదారి నిర్మాణానికి జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి అమోదం తెలిపిందని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిని కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న చిలుకానగర్ ప్రధాన రహదారి నిర్మాణానికి స్టాండింగ్ కమిటి అమోదం తెలిపిందని, స్వామి వివేకానంద విగ్రహం నుంచి కావేరినగర్ కల్వర్టు వరకు రూ.6 కోట్ల వ్యయంతో కొత్త సిసి రోడ్డుతోపాటు, డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేయర్ విజయలక్ష్మిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి ఆలయం హుండీ లెక్కింపు

**ఉప్పల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** ఉప్పల్ శ్రీ మహంకాళి ఆలయం హుండీని శుక్రవారం లెక్కించారు. దేవాదాయశాఖ అధికారి వీరేశం, ప్రణీత్, ఆలయ చైర్మన్ తెల్కల మోహన్‌రెడ్డి, ధర్మకర్తలు మాశెట్టి రాఘవేందర్, మీనంపల్లి అండాలు, గుమిడెల్లి కృష్ణ, అలుగుల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయం హుండీ లెక్కించారు. ఈ సందర్భంగా జరిగిన లెక్కింపులో ఒక లక్ష 5వేల 372 వచ్చినట్లు తెలిపారు. ఆలయం ఆభరణాలు, ఇతర వస్తువులు కూడా లెక్కింపు చేస్తున్నామని ఆలయ చైర్మన్ తెల్కల మోహన్‌రెడ్డి తెలిపారు. ఆలయం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాతృభాషా దినోత్సవ వేడుకలు

**ఉప్పల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డా.కె.విజయ్‌కుమార్, సహాయాచార్యులు జల్దా విశ్వనాద్‌కుమార్ సమన్వయం చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ మాతృభాషా వైవిధ్య పరిరక్షణ మనందరి బాధ్యత అన్నారు. కేంద్రీయ విద్యాలయం తెలుగు అచార్యులు డా.పి.విజయ్‌కుమార్ మాతృభాషాతో ఉపాధి అవకాశాలు అనే అంశంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.రవిప్రసాద్, డా. సి.హెచ్.సత్యనారాయణ, డా.ఎన్.రాజశ్రీ, డా.ఎస్.యమున, డా.వి.చంద్రకళ, మమత, పి.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.